

# రఘుపతి రాఘవ రాజారాం । పతీత పావన సీతారామ్!
# -ఈశ్వర అల్లా తేరేనామ్ । సబకో సన్మతి హే భగవాన్ ॥
# రామరామ జయ రాజారామ్ । రామరామ జయ సీతారామ్ ।

**జా**తిపిత మహాత్మగాంధీగారు అనుదినమూ ప్రార్థించే ప్రార్థన. రామరాజ్యం వినా వేరే ధర్మరాజ్యంలేదని భావించేవారు. ఆయన నిత్యమూ పఠించే గ్రంధము భగవద్గీత. ఇవెవ్వరు కాదనలేని సత్యాలు.

గాంధీ నామం జపించే జాతీయ పార్టీలకు ముఖ్యంగా ఆయన చివరి శ్వాసవరకూ శ్వాసించిన కాంగ్రెసు పార్టీ వారికి రాముడు గిట్టడు; 'రామాయణం' గిట్టదు. పలుదేశాల వారు వారి వారి భాషల్లోకి రామాయణం అనువదించుకున్నారు.

జాతిపిత గాంధీమహాత్ముడు 'రఘుపతి రాఘవ రాజారామ్। పతీత పావన సీతారామ్' అంటూ రామ నామాన్నీ జపించేవారు. రామాయణ కథను గూర్చి వచ్చే శ్రీరామనవమి సందర్భంగా స్తుతించాలి!

రామాయణాన్ని ఒకే ఒక శ్లోకంలో వివరించారు.

**పూర్వం రామ తపోవనాగమనం హత్వామృగం కాంచనమ్.**
**వైదేహీహరణం జటాయుమరణం సుగ్రీవాసం బాషణం**
**వాలీనిగ్రహణం సముద్రతరణం లంకాపురీ వాహనం**
**పశ్చాద్రావణ కుంభకర్ణ నిధనం చేత్తధి రామాయణం।**

-ప్రతీ రోజూ భోజనాన్తరమ్ భక్తితో ఈ శ్లోకాన్ని పఠించమని- ఇరవై నాలుగు వేల రామాయణ శ్లోకాల కథనమును సంక్షిప్తకీరకరించి చెప్పారు. అందర్నెక్కువగా అలరించిన శ్లోకం :

**వినుడు, వినుడు । రామాయణ గాథా- వినుడీ మనసారా ।**
**వినుడు వినుడు । రామాయణ గాథా- వినుడీ మనసారా ।**
**సర్వమంగళనామా । రామా। సీతారామా। లోకేశా।బహురూపవిలాసా । రామా।**
**రామా** -అని ఎంతో తృప్తిగా సినిమా పాటలు వ్రాసిన కీ॥శే॥ సముద్రాల రాఘవాచారి (సీనియర్ సముద్రాల) గారిని తలచుకోవాల్సిన అవసరం ఉంది; నన్ను బాగా స్పందింపచేసిందనో ఎందరెందరో చెప్పినది నెమరు వేసుకుంటున్నాను.

## రామాయణ పరమార్థం

**వా**ల్మీకి వాగ్రూపంగా వెలువడిన రామాయణం ఇతిహాసంలోని శ్రీరాముడు శ్రీ మహావిష్ణువు అవతారాల్లోని సప్తమావతారం. అవతారాణాకాలం త్రేతాయుగమైనప్పటి కినీ ఆయన సుగుణాభి రామత్వం యుగయుగాలుగా భాసిల్లుతూ వస్తూంది. రమ ణీయమైన రామాయణం ఎన్ని పర్యాయములు చదివినా తనివితీరదని జాతిపిత చెబుతూ- ఆ నామస్మరణంతోనే తనువు చాలించారు. ఆ రాముని స్తుతిస్తూ త్యాగరాజులు వారు వేలకృతులు వ్రాసారు. ఇప్పటికే ఆ కృతులు సంగీత విద్వాంసులచే ఆలపింపబడ్తూ న్నాయ్.

రాముని చరితం దివ్యసందేశం యిస్తుంది. ఆదర్శ జీవన సూత్రాన్ని అడుగడుగునా ప్రబోధిస్తూంది.

పితృవాక్య పరిపాలకుడూ, ఏకపత్నీవ్రతుడు, స్నేహపిపాసి, రాజ్యపాలనంలో ఆదర్శనీయుడు కృతజ్ఞతాపరుడు, ఏకబాణం ఆయన లక్ష్యం ఎన్ని కష్టాలేర్పడినప్పటికినీ, ధర్మమార్గం వీడని ధర్మా చరణుడు.

సకల సుగుణ గుణధాముడు, సత్యవంతుడు శౌర్య వంతుడు ధర్మజ్ఞుడు వంటి పదహారు గుణలక్షణాలు కలవాడెక్కడైనా ఉన్నాడా యని నారదుణ్ణి అడిగినప్పుడు- 'మరా ।మరా। మరా యని స్మరిస్తూండు- ఆ గుణవంతుడు నీకే స్ఫురిస్తాడన్నాడు త్రికాలవేదియైన బ్రహ్మర్షి.

బ్రహ్మర్షి మాటలు వృధా కాలేదు. ఆ పదహారు గుణాల సుగుణ సంపన్నుని జీవిత కథను 'రామాయణంగా వ్రాయడం, ఆయన వ్రాసిన కథగానే శ్రీరామ చరితం మూర్తీభవించడం, తానూ ఒక పాత్రగా రామునికి ముందూ, రామునితోనూ, రామావతార అనన్తరమూ వాల్మీకి జీవించడం వాస్తవైక ఇతిహాస మైంది.

**రామాయ, రామభద్రాయా । రామచంద్రాయ వేధసే ।**
**రఘునాథాయ నాథాయా సీతాయః పతయేనమః**

- అని రామనామములు.

**ఆపదామ వార్తారం। దాతారాం। సర్వసంపదాం ।**
**లోకాభిరామం।శ్రీరామం। భూయోభూయో నమామ్యహమ్ ।**

-ఆ శ్రీరాముడు ఆపదల్ను తొలగించువాడు, సమస్త సంపదల్నూ అనుగ్రహించువాడు! లోకాభి రాముడైన శ్రీరామునకు మరల మరల నమస్క రిస్తున్నాను 'రామాయణం' విన్న వారందర్నీ శ్రీరాముడు రక్షించగలడు- ఆ మాటల్ను శ్రీరామ భక్తుడు రామదాసుగారు-

**ర**క్షింపకున్నాను రక్షాకులెవరింక- యంటూ రొఖ్ఖించి అడిగారు తరించారు.


'రా' అని నోరు తెరుస్తాం 'మ' యని పెదవుల్ని మూయుచూ 'రామ' నామస్మరణంలో సంతృప్తి చెందడమే 'రామ' నామ విశేషం. రెండక్షర నామం- మెండుగ ఫలమిచ్చునామం. దండుగ సంతృప్తి చెందునామం.

ఈ రామ నామచరితం ఆరు ఏడు కాండలలో తెలుప బడింది. 1. బాలకాండ 2.అయోధ్యకాండ 3.అరణ్యకాండ 4.కిష్కింధకాండ 5.సుందరాకాండ 6.యుద్ధకాండ

ఏడవకాండమైన 'ఉత్తరాకాండ' వాల్మీకి రచన కాదనే వారున్నారు, ఔననే వారూ ఉన్నారు. నా దృష్టిలో ఏడు కాండలూ వాల్మీకి రచించినవే! కాని చోల వకుశుల జననం, సీతారాముల కలయిక- యెలా సంభ విస్తుంది.

## బాలకాండ

ప్రప్రథమంగా శ్రీరామకథ బాలకాండ తోనే ప్రారంభమవుతుంది. దశరధమహా రాజు పుత్రకామేష్ఠి యజ్ఞం. యజ్ఞపాయసం



కారణంగా ఆయన ముప్వరి భార్యలు కౌసల్య, సుమిత్ర, కైకలకు రామ, లక్ష్మణ, భరత, శతృఘ్నులు నలుగురు కుమారులు జన్మించడం, మనసులో ఎటువంటి భావోద్రేకాలకూ లోనుకాని అన్నదమ్ములుగా రామాయణాన్తరం వరకూ జీవించడానికి పునాది యీ బాలకాండ. రామలక్ష్మణు లిరువురూ ఏకోదరులుగాకున్ననూ, వారి అన్యోన్యత, విశ్వామిత్రునితో ఇరువురు అన్నదమ్ములూ యాగ సంరక్షణార్ధం అడవులకు వెళ్ళడం, తాటకవధ, ఒకే బాణంతో సుబాహువధ, మారీచుణ్ణి ఖండాంతరమేగేట్టు చేయడం, సీతారామ, లక్ష్మణ- ఊర్మిళ వివాహములతో భరత శతృఘ్నుల వివాహం- అన్నీ రామాద్భుత శౌర్యం, నలుగురన్నదమ్ములు వివాహపత్నులతో అయోధ్యాప్రవేశం అన్నీ శుభకరణములే!

## అయోధ్యకాండ

అయోమయ కాండ, గృహచ్ఛిద్రాలు దశరథుడు శ్రీరామునికి యువరాజు పట్టాభిషేక నిర్ణయం, మంధర సలహాతో కైకేయి దశరధుణ్ణి రెండు వరాలు కోరుతూ శ్రీరాముణ్ణి పద్నాల్గుసంవత్సరాలు అరణ్యవాసమునకు వెళ్ళగోరడం, రెండవది తన కొడుకు భరతునికి పట్టాభిషేకం చేయమనడం-

శ్రీరామచంద్రుడు మాతాపిత్రువాక్పరిపాలనం, పద్నా ల్గేండ్లు వనవాసం వెళ్ళడానికిచ్చగించడం - సీతా, లక్ష్మణు లిరువురూ రాముణ్ణి అనుకరించడంతో భాతృభక్తి, సతీ విధేయతను దెలుపుచూ, 'సీత కూడా వనవాసముకేగుట.

## అరణ్యకాండ

శ్రీరామవనవాసం- పదమూడేళ్ళు కాలంలో ఆయన మహర్షుల ఆశ్రమాలు సందర్శించడం, సర్వసామాన్యునిగా వారి ఆశీస్సులు పొందడం ధాన్యాలు జోలికిపోకుండా, ఫలములను భుజిస్తూ- సీతతో కాపురం చేసిన కాలమూ అదే! మోహానికి ప్రతిరూపమైన శూర్పణక ముక్కు చెవులూ కోసి పంపడం, బంగారు లేడి కారణంగా ముందు రాముడు, తరువాత లక్ష్మణుడూ వెళ్ళడం, రావణాసురుడు సీతాప హరణం- తెలుసుకుని రాముని వ్యధ, సామాన్యుని వలె శోకతప్తుడు కావడం జటాయుమరణం, ఏ రక్త సంబంధంలేని జటాయువుకు దహన సంస్కారములు చేయడం, గిరిజన స్త్రీ శబరికి మోక్షం ప్రసాదించడం- ఆమె సూచనల కనువుగా సుగ్రీవును కలుసుకోవడం కోసం కిష్కింధకు వెళ్ళడం,

## కిష్కింధకాండ


కథ పరాకృష్టకు వెళ్ళడం కిష్కింధాకాండయే! ఆంజనేయులు వారి మూలకంగా సుగ్రీవునితో మైత్రి, వాలివధ ఆదిగాగల రావణవధ ప్రాతిపదికగా కథనం నడుస్తుంది. సుగ్రీవుడంటే సుందరమైన సుస్వరమైన స్వరపేటిక కలవాడు. ఆంజనేయుడు వచస్సులో వ్యాకరణ వైశిష్ట్యం కలవాడు. అందుకనే ఆంజనేయుడు రామ సుగ్రీవమైత్రికి కారకు డయ్యాడు. శబరి ముందే వీరి సమాగమనం, సమసుబుద్ధి యుక్తులను గ్రహించే సూచించిందా? మొత్తానికిక్కడే సీతాణ్వేషణ ఘట్టానికి



శుభానాందియైంది. రావణుని ఉనికి తెలిసింది. వ్యాకరణ వచస్సంపన్నుడైన వాయు నందనుని దూతగా పంప నిర్ణయమైంది.

## సుందరాకాండ

యావన్నారాయణుని (శ్రీరాముడు నారాయణుడే కదా) గాథలో వాయు నందనునిదే సుందర ఘట్టం. ఈ కాండలో శ్రీరాముడు కానరాడు, ఆంజనేయుడే ప్రధాననాయకుడు. నూరు యోజనాల సాగరంపై - ఆకాశమార్గంలో వెళ్ళడమంత సులభమైనది కాదు. లంకచేరాడు, లంకిణిని పిడిగుద్దులు వేసి రక్తం చిందింప చేసాడు. సెహబ్బాస్ వాయుపుత్రా! విజ యం నీదేననే జయవాక్కుపొందాడు. బంగారు లంకలో సీతాణ్వేషణం, అశోక వనంలో శోకమూర్తియైన సీతామాతను దర్శించడం- 'అమ్మా- శ్రీరాముడు వస్తాడు. రావణుని సంహరిస్తాడు. నిన్ను విడిపించుకుని అయెధ్యకు తీసుకుని వెడతాడంటూ జానకీ శోకనాశకుడై ఆ జనని ఆశీస్సులందుకుని, లంకను, లంకలోని భవనాలను దహింపచేసి, దశకంఠునికి హెచ్చరికచేసి వెళ్ళడమంతా సుందరమైన, పారాయణ ప్రదమైన కథ.



## యుద్ధ కాండ

సుగ్రీవాజ్ఞకు బద్ధుడై పరిమిత రోజుల్లోనే కిష్కింధ చేరుకుని, రామసుగ్రీవులకు సీతజాడ తెలిపి, లంకపై యుద్ధ సన్నద్ధుల్ని చేయడం, సేతుబంధనం, లంకలో వానర సేన ప్రవేశించడం- ఈవలి తీరంవరకూ పోరును తెచ్చి, జోరుగా రాక్షస సంహారం, రావణవధను చేసి, సీతను విడిపించుకురావడం- ఆదిగాగల యుద్ధ సన్నివేశములన్నీ జరిగే కాండ యుద్ధకాండ. సీతాగ్ని ప్రవేశం పుష్పకవిమానం పై అయోధ్య చేరుకోవడం శ్రీరామ పట్టాభిషేకం- రామరాజ్యపాలనం.

## ఉత్తరాకాండ

చాకలివాని నిందారోపణకారణంగా నిండుచూలాలైన సీతయని కరుణ చూప కుండా రాజధర్మమనే సాకుతో - రామాజ్ఞణాలక్ష్మణుడు సీతను అడవిలో విడిచిపెట్ట డం ఆమె వాల్మీకి ఆశ్రమం చేరి, లవకుశులకు జన్మనివ్వడం, వారిని అస్త్రశస్త్ర నిపుణులను కావిస్తూ వారికి శ్రీరామకథనం చెప్పడం, వారు అయోధ్యావీధుల్లో శ్రీరామ కథా సంకీర్తనం, శ్రీరామ చంద్రుణ్ణి దర్శించడం శ్రీరాముని అశ్వమేధ యాగం, లవకుశులు అశ్వాన్ని బంధించడం, రామానుజులతో ప్రారంభమైన సంగ్రా మం శ్రీరాముడు వరకూ సాగి- తన పుత్రులను దరికి చేర్చుకోవటం- సీత అగ్ని ప్రవేశం, అనన్తరమ్ ఆమె భూమాతవొడిలోకి వెళ్ళడమన్నీ జరిగిన తరువాత కుశలవుల పట్టాభిషేకంతో ఉత్తరాకాండ శుభం పలుకుతుంది. ధన్మముననేక విధాలుగా రూపొందింపబడిన రామాయణంను పవిత్ర కావ్యం. చదివిన వారు ధన్యులు, విన్నవారు ధన్యులు.

**శుభం భవతు!**